# ధూం.. ధాంగా..

- అట్టహాసంగా ఎన్నికల నామినేషన్ల జాతర
- దాఖలు చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు
- పాలమూరు, వనపర్తిలో బీఆర్ఎస్ భారీ ర్యాలీలు

మహబూబ్‌నగర్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి జిల్లాలో గురువారం నామినేషన్లు జోరందుకున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ ర్యాలీలు, జన జాతర మధ్య దాఖలు చేశారు. డీజేలతో గులాబీ జెండాలు చేతబట్టుకుని కార్యకర్తలు వెంట రాగ ఎన్నికల అధికారులకు నామినేషన్లను సమర్పించారు. దారి పొడవునా డ్యాన్స్‌లు, కేరింతలతో హోరెత్తిపోయింది. కేసీఆర్ జిందాబాద్.. బీఆర్ఎస్‌కు జై అంటూ నినదించారు. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో ఆయా నియోజకవర్గ కేంద్రాలు జన జాతరను తలపించాయి. ఎక్కడ చూసినా గులాబీ కండువాలు, జెండాలే దర్శనమిచ్చాయి. డీజే మోతల మధ్య యువత డ్యాన్స్‌తో ఊగిపోయారు. 'గులాబీల జెండాలమ్మ .. 'దేఖలేంగే.. దేఖ్‌లేంగే'.. పాటలు దుమ్ములేపాయి. ఈ పాటలకు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున నృత్యాలు చేశారు. మహిళలు బొడ్డెమ్మలతో అలరించారు. దారిపొడవునా వేలాదిమంది కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీలు నిర్వహించారు. ర్యాలీలో వచ్చిన జన సంద్రాన్ని చూస్తే గులాబీ గెలుపు ఖాయమైందని స్పష్టంగా తేలింది. ఊరూవాడ నుంచి కదిలివచ్చిన కార్యకర్తల నినాదాలతో పట్టణాలు హోరెత్తాయి. ప్రతి కార్యకర్తల చేతిలో గులాబీ జెండాలు రెపరెపలాడాయి. సెంటిమెంట్‌ను పాటిస్తూ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి బయలు దేరారు. ముందుగా పలు ఆలయాలు, మసీదులు, చర్చిలోల ప్రార్థనలు నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ తన తల్లిదండ్రుల సమాధాల వద్ద పూలమాలలు వేసి మొక్కారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రచార వాహనం ఎక్కి రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ సమర్పించారు. అలాగే వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డి తన తల్లిదండ్రులు చిత్రపటాల వద్ద పులమాలలు వేసి మొక్కిన అనంతరం చింతల ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భారీ ర్యాలీ మధ్య ఎడ్ల బండిపై బయలు దేరి నామినేషన్ దాఖలు చేశారు. జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గంగాపురంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత జడ్చర్లకు భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారీ ర్యాలీ మధ్య నామినేషన్ దాఖలు చేశారు. మక్తల్‌లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నారాయణపేటలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సాదాసీదాగా నామినేషనుల దాఖలు చేశారు. అలంపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డితో కలిసి నామినేషన్ సమర్పించారు. నిమినేషన్లకు ఇంకా ఒక్క రోజు గడువు మాత్రమే ఉండటంతో చివరి రోజు భారీ సంఖ్యలో దాఖలయ్యే అవకాశం ఉన్నది.

# అట్టహాసంగా నామినేషన్

- హాజరైన ఎంపీ మన్నె, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్


ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, నవంబర్ 9 : జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నామినేషన్‌ను అట్టహాసంగా వేశారు. గురువారం ఉదయం జడ్చర్ల మడంలంలోని గంగాపూర్ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కుర్వగడ్డపల్లి వద్ద గల పర్వవేదీశ్వరస్వామి ఆలయంలో అభిషేకం నిర్వహించారు. నాగసాల గ్రామ శివారులోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం జడ్చర్లలోని లక్ష్మారెడ్డి స్వగృహం నుంచి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌లతో కలిసి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో జడ్చర్ల, నవాబ్‌పేట, రాజాపూర్, బాలానగర్, ఊర్కొండ, మిడ్జిల్ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష్మారెడ్డి ఇంటి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలు బతుకమ్మ, బొడ్డెమ్మలను ఆడారు. యువతులు కోలాటం వేసి అలరించారు. డప్పులమోతలు, యువకుల నృత్యాలు, కళాకారుల ఆటపాటలతో డీజే పాటలతో ర్యాలీ నిర్వహించడంతో వియోత్సవ ర్యాలీని తలపించింది. ర్యాలీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులను ఉత్తేజపరిచారు. ర్యాలీ అనంతరం జడ్చర్లలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్‌లు వేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ చైర్మన్ గోవర్దన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ దానిశ్, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, న్యాయవాది జంగయ్య, సర్పంచులు రాజేశ్వర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాసులు, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్ గౌడ్, నందకిషోర్‌గౌడ్, జడ్పీటీసీ కల్యాణి పాల్గొన్నారు.

- పదేండ్లలోనే 60ఏండ్ల అభివృద్ధి చేశాం
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి నామినేషన్ దాఖలు

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి


క్యాతన్‌పల్లి వీరభద్రేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి దంపతులు



కోయిలకొండ మండలంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట/కోయిలకొండ/దామరగిద్ద, నవంబర్ 9 : నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాంచందర్ రావుకు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను చూసి ప్రతిఒక్కరూ ఎంతో మద్దతు తెలుపుతున్నారన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. కల్లబొల్లి కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు ఖాయమన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలతో మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతుకావడం ఖాయమన్నారు. అంతకుముందు కోయిల్‌కొండ మండలం మోదీపూర్, శేరివెంకటాపూర్ ఆంజనేయ స్వామి ఆలయం, దామరగిద్ద మండలం క్యాతన్‌పల్లి వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో పూజలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

- ముచ్చటగా మూడోసారి కేసీఆరే సీఎం
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌డ్డి
- ఆలయంలో పూజలు చేసి నామినేషన్ దాఖలు

# మళ్లీ బీఆర్ఎస్ సర్కారే


నామినేషన్ వేసేందుకు మక్తల్ తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


నామినేషన్ పత్రాలతో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్ టౌన్, నవంబర్ 9 : మక్తల్ అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తాసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్‌మిట్టల్‌కు గురువారం నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే చిట్టెం తన స్వగృహం నుంచి ఉదయం 9:55గంటలకు బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సతీమణి చిట్టెం సుచరితరెడ్డితో కలిసి ఆలయం నుంచి తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ నామినేషన్ పత్రాలతో మక్తల్ తాసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాయాంక్‌మిట్టల్‌కు మొదటి సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం చిట్టెం సతీమణి సుచరితరెడ్డితోపాటు మక్తల్ ఎంపీపీ వనజమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, ఆత్మకూరు మండలం అధ్యక్షుడు రమేశ్‌తోపాటు మైనార్టీ నాయకులు షేక్ హైమద్ రిటర్నింగ్ అధికారికి రెండవ సెట్ నామినేషన్ అందజేశారు. మూడో సెట్ నామినేషన్ ఆత్మకూర్ మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మక్తల్ బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశరెడ్డి, అన్వర్ హుస్సేన్, రాజు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యురాలు చిట్టెం సుచరితారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, ఊట్కూరు మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- తల్లి ఆశీర్వాదం తీసుకొని నామినేషన్ దాఖలు
- గులాబీమయంగా మారిన దేవరకద్ర

# అభివృద్ధిచేసే వారికి అండగాని లవాలి

నామినేషన్ పత్రాలతో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు




ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

దేవరకద్ర/భూత్పూర్/కొత్తకోట, నవంబర్ 9 : నియోజకవర్గంలో అభివృద్ధికి పాటుపడే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని దేవరకద్ర బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం అన్నాసాగర్‌లోని తన నివాసంలో తల్లి వరలక్ష్మి పాదాలకు వందనం చేసి వెళ్లారు. అలాగే సోదురుడు ఆల శశివర్ధన్‌రెడ్డి, అక్క గీతతో ఆశీర్వాదం తీసుకున్నారు. కొత్తకోట మండలం పామాపురం భక్తాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబ సమేతంగా నామినేషన్ దాఖలు పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. నామినేషన్ దాఖలు పత్రాలపై ఆలయ ప్రాంగణంలో సంతకాలు చేశారు. దేవరకద్ర ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్లకు ముందు నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమయ్యారన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో అతి తక్కువ సమయంలో ఊహించని అభివృద్ధి సాధించామన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్దే తన గెలుపునకు నాంది అన్నారు. అనంతరం ఆల రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీలు రమాదేవి, గుంతమౌనిక, హర్షవర్ధన్ రెడ్డి, కదిరె శేఖర్‌రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, నాయకులు ప్రదీప్‌కుమార్‌గౌడ్, కర్ణం రాజు, నరసింహారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, వెంకటేశ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.